నగరంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ సునీల్‌రావు

విలీన గ్రామాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి

కార్పొరేషన్, డిసెంబర్ 18: కరీంనగర్ నగరపాలక సంస్థలో ఇప్పటికే విలీనమైన గ్రామాలకు ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రాంట్ల రూపంలో నిధులు మంజూరు చేయాలని మేయర్ యాదగిరి సునీల్‌రావు కోరారు. బుధవారం 57వ డివిజన్ విద్యానగర్ ప్రాంతంలో రూ.20 లక్షల నిధులతో చేపట్టే డ్రైనేజీ, 18వ డివిజన్ రేకుర్తి ప్రాంతంలో రూ.12 లక్షలతో చేపట్టే పైపులైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరపాలక సంస్థలో సరిగా నిధులు అందుబాటులో లేక విలీన గ్రామాల డివిజన్ల పరిధిలో పూర్తిస్థాయి అభివృద్ధిలో ఆలస్యం అవుతున్నదని తెలిపారు. ఇప్పటికే నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో రూ. 1200 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేసి ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. విలీన గ్రామాల డివిజన్ల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పాలకవర్గం పని చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బండ సుమారమణారెడ్డి, సుధగోని మాధవీకృష్ణ గౌడ్, ఎదుర్ల రాజశేఖర్, ఈఈ సుబ్రహ్మణ్యం, డీఈ అయూబ్ ఖాన్, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాల విలీనంపై పునరాలోచన చేయాలి

కార్పొరేషన్, డిసెంబర్ 18: కరీంనగర్ నగరపాలక సంస్థలో మరిన్ని గ్రామాలను విలీనం చేయాలన్న ప్రతిపాదనపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి బుధవారం లేఖ రాశారు. ఇప్పటికే నగరపాలక సంస్థలో విలీనమైన ఎనిమిది గ్రామాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి జరుగలేదని, గత నాలుగేళ్లలో ఆయా గ్రామాల్లో వందల కోట్ల నిధులు కేటాయించి పనులు చేపడుతున్నా ఇంకా మంచినీటి సరఫరా, ఇతర మౌలిక సదుపాయాలకు భారీగా నిధులు అవసరమవుతున్నాయని పేర్కొన్నారు. వీటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని కోరారు. విలీన గ్రామాలకు ప్రతి డివిజన్‌కు రూ.50 కోట్ల చొప్పున నిధులు ఇవ్వాలన్నారు. వీటిని అభివృద్ధి చేయకుండానే మరిన్ని గ్రామాలను విలీనం చేస్తే అభివృద్ధి జరిగే అవకాశం ఉండదని పేర్కొన్నారు.

వర్గీకరణ విన్నపాలపై నివేదిక రూపొందిస్తాం

కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న బైండ్ల కులస్తులు

- ప్రభుత్వానికి అందజేస్తాం
- బహిరంగ విచారణలో ఎస్సీ రిజర్వేషన్ల ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్
- ఎస్సీ కులసంఘాల నుంచి 128 దరఖాస్తుల స్వీకరణ

కలెక్టరేట్, డిసెంబర్ 18 : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై వస్తున్న విన్నపాలు పరిశీలించి త్వరలోనే నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేయనున్నట్లు ఎస్సీ రిజర్వేషన్ల ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ తెలిపారు. ఎస్సీ కులాల ఉపవర్గీకరణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఉమ్మడి జిల్లాల్లో కొనసాగుతున్న బహిరంగ విచారణలో భాగంగా బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. వర్గీకరణపై ఉమ్మడి జిల్లా పరిధిలోని పలు ఎస్సీ కుల సంఘాలు ఇచ్చిన దరఖాస్తులు స్వీకరించారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 600కు పైగా ఎస్సీ ఉపకులాల ప్రతినిధులు హాజరై 128 విజ్ఞప్తులు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ, ఎస్సీ ఉపకులాల్లో ఉద్యోగ, ఆర్థిక, విద్య, రాజకీయ, వెనుకబాటును గుర్తించేలా కొనసాగిస్తున్న ఈ అధ్యయనంలో భాగంగా ఇప్పటివరకు 5వేల దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు. ప్రధానంగా రిజర్వేషన్ల అమలులో క్రిమిలేయర్ వర్తింపజేయాలని, ఇప్పటికే రిజర్వేషన్ ఫలాలు పొంది ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదిగిన వారికి రిజర్వేషన్ల ప్రయోజనాలు నిలిపివేయాలని, 52 ఉపకులాలకు విధిగా రిజర్వేషన్లు వర్తింపజేయాలని, ఎస్సీల్లోని ఉపకులాల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలనే అంశాలపై అత్యధికంగా విజ్ఞప్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. అంతకుముందు బహిరంగ విచారణకు వచ్చిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్‌ను కలెక్టర్ పమేలా సత్పతి మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్క అందజేశారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారుల ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం నగర సమీపంలోని మల్కాపూర్ గ్రామంలో గల ఎస్సీ కాలనీని ఏకసభ్య కమిషన్ చైర్మన్ సందర్శించారు. ప్రభుత్వం నుంచి వారికి కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఇబ్బందులుంటే అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్, ఆర్‌డీవో కె.మహేశ్వర్, డిప్యూటీ డైరెక్టర్ నాగమల్లేశ్వర్‌రావు, జగిత్యాల, సిరిసిల్ల డీఎస్‌సీడీవోలు రాజ్‌కుమార్, విజయలక్ష్మి, కరీంనగర్ అర్బన్ తహసీల్దార్ నరేందర్, ఎస్‌డబ్ల్యూవోలు తిరుపతి, విజయ్‌పాల్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కమిషన్‌కు వినతుల వెల్లువ

తెలంగాణచౌక్/హుజూరాబాద్‌టౌన్/ రామడుగు, డిసెంబర్ 18: ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ ఎస్సీ వర్గీకరణ కోసం నియమించిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్‌కు నాయకులు కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఇక్కడ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్‌మాదిగ, నాయకులు రామచంద్రం, సాగర్, అంజయ్య, అంజిబాబు ఉన్నారు. తమను మాల మాదిగలతో కలపకుండా ప్రత్యేకంగా 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని, వెంటనే ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు ఆధ్వర్యంలో ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేసి మాదిగలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ రామడుగు మండల పక్షాన ఏకసభ్య కమిషన్ చైర్మన్‌కు ఎమ్మార్పీఎస్ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి తడగొండ శంకర్ వినతి పత్రం అందించారు.

డీసీసీ కార్యాలయంలో తన అనుచరులతో సమావేశమై మాట్లాడుతున్న కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్

కరీంనగర్ కాంగ్రెస్‌లో అంతర్యుద్ధం

- రెండు వర్గాలుగా వీడిన పార్టీ
- శ్రేణుల్లో అయోమయం
- తాజాగా కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి తన అనుచరులతో రహస్య సమావేశం

రాంనగర్, డిసెంబర్ 18: కరీంనగర్ కాంగ్రెస్‌లో ముసలం పుట్టింది. నాయకుల మధ్య అంతర్యుద్ధం మొదలైంది. ఓవైపు పదవులు, మరోవైపు జిల్లాపై ఆధిపత్యం నిలుపుకొనేందుకు పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయింది. రహస్యంగా తమ అనుచరులతో సమావేశాలు పెట్టుకొని ఒకరిపై ఒకరు విమర్శించే స్థాయికి పరిస్థితి వెళ్లిపోయింది. బుధవారం కరీంనగర్ జిల్లా డీసీసీ కార్యాలయంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్ తన అనుచరులతో సమావేశం పెట్టి, అధిష్ఠానం తీరును ఎండగట్టడమే నిదర్శనంగా నిలుస్తున్నది.

ఆధిపత్య పోరు..

ఎన్నికల్లో గెలిచిన నాయకులు, మరోవైపు ఓడిన నాయకులు వర్గాలుగా చీలిపోయినట్లు తెలుస్తున్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కరీంనగర్ జిల్లాకు పూర్తిస్థాయిలో నాయకుడిని నియమించకపోవడంతో ఈ వర్గపోరు తారాస్థాయికి చేరుకున్నది. ప్రస్తుత రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నుంచి గెలిచినప్పటికీ కరీంనగర్‌పై తన పట్టు నిలుపుకొనేందుకు యత్నిస్తుండగా, పార్టీలో సీనియర్ నేత అండదండలతో నామినేటెడ్ పోస్టు తెచ్చుకున్న మరో నాయకుడు సైతం తన పట్టు నిలుపుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. ఈ క్రమంలో జిల్లాలో ఉన్న ప్రజాప్రతినిధులు, నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి కార్యకర్తలను అయోమయంలో పడేయగా, శ్రేణులు ఎవరివైపు వెళ్లాలో తెలియక పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు సైతం ఒక నాయకుడు వస్తే, మరో నాయకుడు రాకపోవడం అధికార పార్టీ నేతల మధ్య సమన్వయం లేదని తెలుస్తున్నది. ఏదేమైనా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదికే నేతల మధ్య అంతర్యుద్ధం తీవ్రస్థాయికి చేరడం, పవర్‌లో ఉన్నా కరీంనగర్ జిల్లాకు లీడరే లేకపోవడం శ్రేణులను కలవరపెడుతున్నది.

రూ.224 కోట్ల సీఆర్ఐఎఫ్ నిధులివ్వండి

కేంద్ర మంత్రి గడ్కరీకి వినతి పత్రం అందజేస్తున్న బండి సంజయ్

- మానేరుపై హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించాలి
- కేంద్ర మంత్రి గడ్కరీకి బండి సంజయ్ వినతి
- సానుకూలంగా స్పందించిన గడ్కరీ

విద్యానగర్, డిసెంబర్ 18: కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని గ్రామాలకు రవాణా సదుపాయాలను మెరుగుపర్చేందుకు రూ.224 కోట్ల మేరకు సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బుధవారం కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్లు, వంతెనల అభివృద్ధికి సంబంధించి పలు అంశంపై గడ్కరీ దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా కేశవపట్నం నుంచి పాపయ్యపల్లె మీదుగా సైదాపూర్ వరకు 15 కి.మీల మేరకు సింగిల్ రోడ్డును, కొడిమ్యాల నుంచి గోవిందారం మీదుగా తాండ్రియాల వరకు 30 కి.మీల మేరకు సింగిల్ లేన్ రోడ్డును డబుల్ లేన్‌గా విస్తరించాలని కోరారు. అలాగే చొప్పదండి మండలం ఆర్నకొండ నుంచి గోపాల్ రావుపేట మీదుగా మల్యాల చౌరస్తా వరకు 45 కి.మీల మేరకు, ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ నుంచి సింగారం మీదుగా ముస్తాబాద్ మండలం రాంరెడ్డి పల్లె వరకు 15 కి.మీల మేరకు సింగిల్ లేన్ రోడ్డును డబుల్ లేన్‌గా విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు కరీంనగర్ జిల్లాలోని గుండ్లపల్లి పోత్తూరు రోడ్ (కి.మీ 18/0- 2), బావుపేట ఖాజీపూర్ (కి.మీ2/0-2) వరకు మానేరు నదిపై హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం సహా మొత్తం 90 కి.మీల మేరకు రోడ్డు విస్తరణ పనులకు గానూ రూ.224 కోట్ల నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీకి బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి గడ్కరీ, త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని బండి సంజయ్‌కు హామీ ఇచ్చారు. అలాగే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే సీఆర్ఐఎఫ్ నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపైనా గడ్కరీ ఆరా తీశారు.

జీజీహెచ్ కరీంనగర్‌లో మొదటి లాప్రోస్కోపిక్ సర్జరీ

వైద్య బృందాన్ని అభినందించిన సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి

లాప్రోస్కోపి సర్జరీ అనంతరం పేషెంట్‌తో వైద్య బృందం

విద్యానగర్, డిసెంబర్ 18: గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కరీంనగర్‌లో మొదటి లాప్రోస్కోపిక్ సర్జరీని బుధవారం వైద్య బృందం విజయవంతంగా నిర్వహించింది. కడుపునొప్పితో బాధపడుతున్న ఓ మహిళ (43) వారం క్రితం మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో చేరింది. వైద్యులు పరీక్షించి గర్భసంచి పక్కన 6 సెంటీమీటర్ల కణితిని గుర్తించారు. శస్త్ర చికిత్స చేయాలని కుటుంబ సభ్యులకు సూచించారు. వారు సమ్మతించడంతో మొట్ట మొదటిసారిగా వైద్య బృందం అన్ని రకాల పరీక్షలు చేసి రక్తహీనతతో బాధపడుతున్న మహిళకు అవసరమైన రక్తాన్ని ఎక్కించి బుధవారం ఉదయం లాప్రోస్కోపిక్ సర్జరీ చేసి కణితిని తొలగించారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్స చేసిన గైనిక్ హెచ్‌వోడీ దీప, డాక్టర్లు సుహాసిని, నిర్మల, జనరల్ సర్జరీ డిపార్టుమెంట్ డాక్టర్లు శాలిని, మహేందర్, అసిస్టిషియా డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ, మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ శంతన్, డాక్టర్లు తిరుపతి, శ్రీకాంత్, ప్రణయ్, సిస్టర్ మమత బృందాన్ని దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంవో నవీన అభినందించారు. ఇదే లాప్రోస్కోపిక్ సర్జరీ ప్రైవేట్‌లో అయితే రూ. లక్షకు పైగా ఖర్చు అవుతుందని, అలాంటిది కరీంనగర్ జీజీహెచ్‌లో పైసా ఖర్చు లేకుండా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నామని సూపరింటెండెంట్ వీరారెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా లాప్రోస్కోపిక్ సర్జరీలతో పాటు అపెండిస్ లాంటి క్లిష్టతరమైన శస్త్ర చికిత్సలను ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. ఉమ్మడి జిల్లాతో పాటు ఆదిలాబాద్ లాంటి ప్రాంతాల నుంచి హైరిస్క్ కేసులు కరీంనగర్‌కు ఎక్కువ సంఖ్యలో వస్తున్నాయని వెల్లడించారు. అన్ని రకాల వైద్య సేవలు కరీంనగర్ ప్రభుత్వ దవాఖానలో అందుబాటులో ఉన్నాయని, వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

మానకొండూర్, డిసెంబర్ 18: మానకొండూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లోని ఏఈ కార్యాయ ఆవరణలో గురువారం విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు టీజీఎన్‌పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ ఎన్‌వీ వేణుగోపాలాచారి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసదస్సులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చడం, వోల్టేజీ హెచ్చుతగ్గులు, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, తదితర అంశాలపై ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఫిర్యాదులు అందించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

యువ కవి మృతికి సంతాపం

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 18: చామనపల్లి గ్రామానికి చెందిన యువ కవి, గాయకుడు రావుల పవన్(35) అనారోగ్యంతో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందగా, పలువురు రచయితలు, కవులు సంతాపం ప్రకటించారు. ఎన్నీల ముచ్చట్ల కవుల బృందం రామకృష్ణ సేవాసమితి గాయకులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. కరీంనగర్ మాజీ ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, ప్రముఖ కవులు, రచయితలు అన్నవరం దేవేందర్, కందుకూరి అంజయ్య, సీవీ కుమార్, కూకట్ల తిరుపతి, నడిమెట్ల రామయ్య, జనగాని యుగేంధర్, వడ్డేపల్లి రాజేశం, యువజన సంఘాల నాయకులు, గాయకులు రావుల పవన్ అంతిమ యాత్రలో పాల్గొని నివాళులర్పించారు.

బహిరంగ ప్రకటన

తేది:18.12.2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియచేయునది ఏమనగా నా క్లయింట్ అయిన జిల్లా నాగభూషణం తండ్రి : విశ్వనాథం, నివాసం: కరీంనగర్ పట్టణం & జిల్లా గారు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లోని కొత్తపల్లి (పిఎస్) గ్రామానికి చెందిన ప్లాట్ నెం.5, సర్వే నెం: 156/c/1/1/1/1/1, భాళీ స్థలం యొక్క విస్తీర్ణం 256.81 చ.గ. అనగా 214.69 చ.మీ. గల భాళీ స్థలమును నా క్లయింట్ శ్రీ అబ్దుల్ నయీం, తండ్రి అబ్దుల్ గఫార్, నివాసము : ఇంటి నెం :7-45, చేగుంట గ్రామము & మండలం, మెదక్ జిల్లా, గారి నుండి కొనుగోలు చేయుటకు ఒప్పందం కుదుర్చుకొని ఒప్పందము ప్రకారము కొంత రూపాయలు బయానాగా నగదు చెల్లించి యున్నారు. (శ్రీ అబ్దుల్ నయీం గారు లోగడ ఆరిఫ్ ఇమదుద్దీన్ ఒస్మాని గారి నుండి. దస్తావేజు నెం :3501/2023 ద్వారా కొనుగోలు చేసినారు.

ఇట్టి స్థలము యొక్క హద్దులు :- తూర్పు :- 60 అడుగుల వెడల్పు గల రోడ్డు, పడమర :- ఆరిఫ్ ఇమదుద్దీన్ ఒస్మాని గారి కి చెందిన భాళీ స్థలం, ఉత్తరం:- ఆరిఫ్ ఇమదుద్దీన్ ఒస్మాని గారి కి చెందినా భాళీ స్థలం,దక్షిణం :- 33 అడుగుల వెడల్పు గల రోడ్డు.

పైన తెలిపిన భూమి కొనుగోలుపై ఎవరికైన హక్కులు/ ఆరోపణలు/ఆపేక్షణాలు గాని ఉన్నచో 7 రోజుల లోగ సరియైన ఆధారాలతో వ్రాత పూర్వకముగా ఈ క్రింద తెలిపిన చిరునామాకి తెలుపగలరని కోరడమైనది, లేనిచో నా క్లయింట్ మిగతా విక్రయ దనం చెల్లించి కొనుగోలు చేసిన పై భూమిని రిజిస్ట్రేషన్ చేసుకొనును. గడువు తదుపరి వచ్చిన ఆక్షేపణ లకు నా క్లయింట్ బాద్యుడు కాదు.

Sd/-కొండాడి సుధాకర్‌రావు, న్యాయవాది
కోర్టు ఎదురుగా, వావిలాలపల్లి, కరీంనగర్ జిల్లా
సెల్: 94400 79041

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Kunduri Nagendra Babu S/o. Subbarao (Old Name) H.No: 3-5-35/A, Shanthinagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. my Name was changed to **Kunduru Nagendra Babu, S/o. Subbarao** (New Name)
TTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

చైతన్యంతోనే బాల్య వివాహాల నిర్మూలన: కలెక్టర్

కలెక్టరేట్, డిసెంబర్ 18 : చైతన్యంతోనే బాల్య వివాహాల నిర్మూలన సాధ్యమని, దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బాల్య వివాహ్ ముక్త్ భారత్ అవగాహన ముగింపు కార్యక్రమం బుధవారం నగరంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, బాల్య వివాహాలు చేస్తే ఆ కుటుంబ సభ్యులపై, వివాహాలు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాల్యవివాహ నిర్మూలన అధికారులుగా ఉన్న ఆర్డీవోలు, తహసీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలో బ్యాల వివాహాలు జరుగకుండా చూడాలన్నారు. బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి చట్ట ప్రకారం తీసుకునే చర్యల సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్‌యాదవ్, జిల్లా సంక్షేమాధికారి సబిత, డీసీపీవో పర్వీన్, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి, ఆర్డీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

పోషణలోపంపై సమన్వయంతో పనిచేయాలి

కలెక్టరేట్, డిసెంబర్ 18 : పోషణ లోపంపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, పోషకాహార లోపం లేని జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన పోషణ కమిటీ సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. పోషకాహారంపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్‌యాదవ్, జిల్లా సంక్షేమాధికారి సబిత, వైద్యాధికారి వెంకటరమణ, డీఈవో జనార్దన్‌రావు, డీపీవో రవీందర్, సీడీపీవోలు, పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

వేణుగోపాల స్వామి ఆలయానికి పూర్వ వైభవం తీసుకొస్తాం

శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

శంకరపట్నం, డిసెంబర్ 18: కేశవపట్నంలోని పురాతన శ్రీవేణుగోపాల స్వామి ఆలయానికి పూర్వ వైభవం తీసుకువస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. ఎండోమెంట్ విభాగం ద్వారా ఆలయ పునర్నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు విడుదల కాగా, బుధవారం ఆయా పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. వేద పండితులు వెంకటాచార్యులు, నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దేవాదాయ-ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఏఈ సంతోష్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ తిరుపతి, డైరెక్టర్లు ప్రభాకర్, వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మండలాధ్యక్షులు మహిపాల్, అనిల్, బసవయ్య, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు రామస్వామి, అధ్యక్షుడు శ్రీనివాస్, సభ్యులు, దాతలు, మాజీ ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

ఎల్ఎండీలో పెన్షనర్స్ డే

తిమ్మాపూర్, డిసెంబర్18: ఎల్ఎండీలోని రిటైర్డ్, పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులను అసోసియేషన్ నాయకులు ఘనంగా సత్కరించారు. సమావేశానికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య, జిల్లా అధ్యక్షుడు పెండ్యాల కేశవరెడ్డి హాజరయ్యారు. 30మంది పెన్షనర్లను సత్కరించారు. నాయకులు చల్లా మోహన్‌రెడ్డి, లింగయ్య, రాజేశం, సుధాకర్, రాజారాం, బొమ్మిడి భద్రయ్య, రావుల సత్యనారాయణ, మన్నె జయచందర్, దూసెట్టి నారాయణరెడ్డి, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌డీ పూర్తి చేసిన అధ్యాపకులకు సన్మానం

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 18: స్థానిక ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో వృక్ష శాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ మహ్మద్ తాహిర్ హుస్సేన్, గణిత శాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ టి స్వరూపారాణి ఇటీవల పీహెచ్‌డీ పూర్తి చేసిన సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీ రాజయ్య, ఆయా విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పే రివిజన్‌లో రిటైర్డ్ ఉద్యోగులకు అన్యాయం

ముకరంపుర, డిసెంబర్ 18: 2022పే రివిజన్‌లో తమకు అన్యాయం జరిగిందని పలువురు రిటైర్డ్ ఉద్యోగులు పేర్కొన్నారు. కరీంనగర్‌లో బుధవారం నిర్వహించిన తెలంగాణ విద్యుత్ పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశంలో వారు మాట్లాడారు. తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో అసోసియేషన్ కేంద్ర, ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు కే సత్యనారాయణ, కే విద్యాసాగర్ రావు, ఎం అశోక్ కుమార్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

ముకరంపుర, డిసెంబర్ 18: రాష్ట్ర గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎల్ సవాయి నాయక్, కార్యనిర్వహణాధికారిగా ఎం మల్లేశం, కార్యదర్శిగా భూక్యా రఘుపతి, కోశాధికారిగా జీ ఇక్యానాయక్, ఉపాధ్యక్షులుగా జే గణేశ్, వీ హుస్సేన్, గౌరవాధ్యక్షుడిగా ఆర్ రాజాలింగు ఎన్నికయ్యారని ఎన్